RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 15 పేజీలు - 08 శనివారం 13 డిసెంబర్ 2025

## ఈశ్వరాచారి కుటుంబానికి 5లక్షల చెక్కు అందచేత

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తాత్కాలికంగా అవరోధాలు ఎదురైనా దీనిని అధిగమిస్తామన్న విశ్వాసం ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం.. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. జగద్గిరిగుట్టలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరా చారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి తదితరులు పరామర్శించారు. ఈశ్వర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.



# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం**

**జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం


**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**





2లో

## అంధుల మహిళా క్రికెటర్లకు
# పవన్ అభినందనలు

**● ఒక్కొక్కరికి 5లక్షల చొప్పన చెక్కుల అందచేత**

**● శిక్షకులకు 2లక్షల చొప్పన చెక్కులు పంపిణీ**



**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల మిగతా2లో...



2లో

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

**- సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ**



**రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం**

**డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం**

**పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు**

**బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**

**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**

**పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**

**నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్**


**ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు**

**రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

## దేశంలో రెండుదశల్లో
# జన కులగణన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఇవాళ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి మిగతా2లో...



## భూకంపాలపై చర్యలకు
# ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**

**అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీం శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని మిగతా2లో...

## విమాన టిక్కెట్ ధరలపై
# నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. మిగతా2లో...

## కేశవరావు , పోచారం తదితర
# 9 మందికి కేబినేట్ హోదా

**ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ**



2లో

## పంచాయితీ ఫలితాలతో
# కాంగ్రెస్ పతనం

**- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యి ఒదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త
# సుబ్రమణియన్ భేటీ

**- మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**తొలి అక్షరం/అల్లూరిజిల్లా,డిసెంబర్ 12:** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళు తున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు.

బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

(మొదటి పేజీ తరువాయి)

బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్ఞీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొంది ంచిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమె ంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరి టీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరిం చేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యా ర్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జా తీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యా నించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యుల తో పాటు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద ్ధప్రకాశ్‌జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### పంచాయితీ ఫలితాలతో

# కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

## కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

- ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరా లను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

## నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రో ల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకు లర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆబజెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అను మతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## దేశంలో రెండుదశల్లో జన కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి.బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు, బీమా రంగంలో ఫుల్ ఎఫ్‌డీఐలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టం చేశారు.

## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది.ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్నీ చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.భూకంపం సంభవించి నప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ పస్తావించారు.కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు.ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 12:** నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు.ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

# సీతారాంపురం బీజేపీ యువనేత వేల్పుల సందీప్ సంచలన నిర్ణయం...


- సర్పంచ్ విజయం తర్వాత కాంగ్రెస్ కండువా!
- ఎమ్మెల్యే మురళి నాయక సమక్షంలో అధికార పార్టీ శరణు
- సందీప్ అడుగుతో సీతారాంపురం రాజకీయ సమీకరణాలు తలకిందులు
- విజయ్ రెడ్డి కీలక పాత్ర.. గ్రామంలో కొత్త సమీకరణాలకు నాంది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో రాజకీయ ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగింది. గ్రామ రాజకీయాల్లో బీజేపీ ముఖచిత్రంగా నిలిచిన వేల్పుల సందీప్, నిన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ పదవిని విశేష మెజార్టీతో కైవసం చేసుకుని, అందరికంటే ముందుగా గ్రామ ప్రజల అభిమానం గెలుచుకున్నారు. అయితే విజయం అనంతరం సందీప్ తీసుకున్న నిర్ణయం గ్రామంతో పాటు మండల రాజకీయాల్లో కూడా సంచలనం రేపింది. బీజేపీకి చెందిన ఆయన, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎమ్మెల్యే మురళి నాయక సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని అధికార పక్షంలో చేరిక అయిపోయారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకుడు విజయ్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ "నా సీతారాంపురం గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకం నాకు పెద్ద బలం. ప్రజల అభివృద్ధే నా ఏకైక ధ్యేయం. కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా మా ఎమ్మెల్యే మురళి నాయక మార్గదర్శకత్వం ఉంటే గ్రామానికి మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నాను" అని స్పష్టం చేశారు.

# కోమటిపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడికి గౌరవం

- ఉపసర్పంచ్‌గా ఇస్లావత్ బాబు నాయక్ ఘన విజయం



**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 12:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి మరోసారి మెరవింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఇస్లావత్ బాబు నాయక్ మొదటి వార్డు నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందుతూ ఉపసర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో గ్రామవాసులు, తండావాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇస్లావత్ బాబు నాయక్ మాట్లాడుతూ "ఉద్యమంలో పడిన కష్టాన్ని గుర్తించి, నన్ను నమ్మి గెలిపించిన పార్టీ నాయకులకు, తెరాస గ్రామ పెద్దలకు, ప్రచారంలో శ్రమించిన కార్మికులకు హృదయపూర్వక ధన్యవాదాలు. సర్పంచ్‌గా విజయం సాధించిన మద్దెల బిక్షం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఓటు వేసిన మహనీయులైన ఓటర్లకు, గ్రామస్తులకు, తండావాసులకు పేరుపేరునా నా నమస్కారాలు. ఈ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రజల కోసం పని చేస్తాను" అని పేర్కొన్నారు.

# సీతారాంపురంలో కాంగ్రెస్ సునామీ!

### 31 ఓట్ల తేడాతో భాస్కర్ సర్పంచ్

### కాంగ్రెస్ జెండా ఎగరవేసిన సీతారాంపురం - 5వ వార్డులో అత్యధిక మెజార్టీతో పార్టీ దూసుకుపోయింది

### "గ్రామం నమ్మకం... మా బాధ్యత మరింత పెరిగింది" - సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నెల్లికుదురు మండలం కేంద్రంలోని సీతారాంపురం గ్రామం నిన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో రాజకీయ వేడి పుట్టించింది. కాంగ్రెస్–బిఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా, చివరికి ప్రజల తీర్పు స్పష్టమైంది – కాంగ్రెస్ అభ్యర్థి భాస్కర్ 31 ఓట్ల భారీ ఆధిక్యంతో సర్పంచ్ పగ్గాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటును కాదు, గ్రామ వైఖరినే మార్చేలా డబుల్ విక్టరీ సాధించింది. 5వ వార్డులో పార్టీకి చెందిన వార్డ్ మెంబర్ అత్యధిక మెజార్టీతో గెలిచి, ఉప సర్పంచ్ స్థానం కూడా నవీన్ రెడ్డి కైవసం చేసుకోవడంతో సీతారాంపురం కాంగ్రెస్ వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొందివిజయం అనంతరం సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ"గ్రామం మీద మేము గెలిచింది కాదుగ్రామం మమ్మల్ని గెలిపించింది. ఈ నమ్మకాన్ని నిలబెట్టడం మా తొలి లక్ష్యం. ఏ అభివృద్ధి పని అయినా రాజకీయాలకు అతీతంగా చేస్తాం" అని హామీ ఇచ్చారు.

# నిజాంపేట్ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఘన మహా అన్నదాన మహోత్సవం

- దాతలు: దాసరి వినయ్‌కుమార్, దాసరి వింధ్య - కుమారుడు

### వియాన్ దాసరి జన్మదినం సందర్భంగా ప్రత్యేక సేవ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఉదయం మహా అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం నుండే ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కిక్కిరిసింది. హారతులు, శ్లోక పఠనలు, భజనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపి, ప్రతి హృదయంలో భక్తి ఉల్లాసాన్ని సృష్టించాయి. ఈ శనివారం అన్నదాన కార్యక్రమానికి దాతలుగా ముందుకొచ్చిన పైడిపాల దాసరి వినయ్‌కుమార్, దాసరి వింధ్య దంపతులు, తమ కొడుకు వియాన్ జన్మదినాన్ని ప్రత్యేకంగా గుర్తుచేసుకుని భక్తులకు అన్నప్రసాదం అందించారు. దాతలు మాట్లాడుతూ:"మా కొడుకు వియాన్ జన్మదినాన్ని ఆధ్యాత్మికంగా, సేవా చిత్తంతో జరుపుకోవడం మా కుటుంబానికి గొప్ప పుణ్యం. స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా పిల్లపై ఉండాలని కోరుకుంటున్నాం. ఈ శనివారం అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకీ, గ్రామ ప్రజలకీ సేవ చేయగలమని ఆనందంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# బిజెపి అభ్యర్థి అమరావతి సౌజన్య ప్రచారంలో దూసుకుపోతోంది

### ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి అడుగు, ప్రతి ప్రయత్నం



**తొలి అక్షరం/రాష్ట్ర అభివృద్ధి సాంబ డిసెంబర్ 12:** సంగం మండలం కేంద్రంలోని రామచంద్రపురం గ్రామంలో బిజెపి అభ్యర్థిగా నిలిచిన అమరావతి సౌజన్య ఈరోజు ప్రచారంలో అద్భుతంగా దూసుకుపోతోంది. ప్రతి పాదయాత్రలో, ఇంటివీటర్ సందర్శనల్లో ఆమె ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్నా, పరిష్కారానికి తన జీవితాన్ని అర్పిస్తూ, ప్రజలకు నిజమైన స్ఫూర్తిని ఇస్తోంది. ఆమె మాట్లాడుతూ "ఎన్నికల్లో గెలిచినానా, ఓడినానా కాదు. నేను ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటాను. వారి సమస్యలను వినడం, పరిష్కరించడానికి నా జీవితం అర్పిస్తాను. ప్రజల కోసమే ప్రతి అడుగు వేస్తాను."


# వస్త్రం తండాల్లో అఖిల ప్రభంజనం

### ఎంబీఏ చదివిన యువ నాయకురాలి ఉంగరం గుర్తు వైపు భారీ ప్రజా తరంగం

### ప్రతీ తండా వేదికపై మహిళలు, యువత, పెద్దలు ఘనంగా గుమిగూడి మద్దతు ప్రకటించారు

### స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం ఇప్పుడు ప్రజా ప్రవాహంగా, మార్పు సంకేతాలతో కొనసాగుతోంది





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నర్సింహులపేట మండలంలోని వస్త్రం తండా, గ్యాంగ్ తండా, కొత్త తండా, బక్కచంద్రు తండా, అమర్‌సింగ్ తండాల్లో ఎంబీఏ చదివిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అఖిల ప్రచారం ఊపందుకుంది. ఉదయం ప్రారంభమైన పర్యటన రాత్రివరకు సాగగా, ప్రతి తండా వేదికపై మహిళలు, యువత, పెద్దలు భారీగా ముందుకు వచ్చి ఆమెకు మద్దతు ప్రకటించారు. ప్రజలతో మమేకమై, ప్రతి ఇంటి ముందు ఆగి అఖిల చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకం"పదవి కోసం కాదు.. మార్పు కోసం వస్తున్నాను. ఉంగరం గుర్తుకు ఓటు వేయండి... గ్రామం ఎలా మారుతుందో నేను చూపిస్తాను". తండాల సమస్యలను గుర్తు చేసిన ఆమె, తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్య వంటి అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు ఇచ్చారు. "నేను చదువుకున్న నాయకురాలిని. పారదర్శక పాలన, గ్రామాభివృద్ధి అంటే ఏమిటో తెలుసు. అబద్ధాలు చెప్పిన వారిని నమ్మకండి. చదువులేని చేతుల్లో భవిష్యత్తు పెట్టకండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అఖిల వ్యక్తిగత నిబద్ధతను హామీగా ప్రకటిస్తూ చెప్పినది ప్రజలను ఆకట్టుకుంది "ఇప్పుడు నా దగ్గర ఉన్న ఆస్తి, ఐదు సంవత్సరాల తర్వాత కూడా అదే ఉంటుంది. సంపాదించడానికి కాదు.. మీ జీవితాల్లో వెలుగు తీసుకురావడానికి వస్తున్నాను".


# గోపాల్ పూర్ చర్చిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం





**తొలి అక్షరం/హన్మకొండ:** హన్మకొండ గోపాల్ పూర్‌లోని శాలెం బాప్టిస్ట్ సంఘం చర్చిలో సిరి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ డయాబెటిక్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు డాక్టర్ బింగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలందరికీ ఉచిత బీపీ షుగర్ థైరాయిడ్ రక్తనమున తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిరి సూపర్ క్లినిక్ డాక్టర్ బింగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కాలనీలోని ప్రజల ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా ఇప్పుడున్న పరిస్థితులలో ప్రత్యేకంగా డయాబెటీస్ థైరాయిడ్ కీళ్ళ నొప్పులు కీళ్ళ వాతం నడుము నొప్పి జర్వం వైరల్ ఫీవర్ డెంగ్యూ తలనొప్పి, మైగ్రేన్ వాంతులు, విరోచనాలు,తిమ్మిర్లు దగ్గు, ఆస్తమా, ఎలర్జీ, టి.బి,ఫిట్స్, పక్షవాతం,పచ్చకామెర్లు,కళ్ళు తిరగడం, స్పృహ కోల్పోవడం,మూత్రాశయ సంబంధిత వ్యాధులు,నరాల సంబంధిత కేసులకు చికిత్స అందజేశారు. ఈ సందర్భంగా డా? శ్రీనివాస్ కామిని పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ చిన్న పిల్లల ,నవజాత శిశువు,పిల్లలో ఎదుగుదల,బరువు తక్కువగా పుట్టిన పిల్లలు,జాండీస్,మూత్రనాళ ఇన్ఫెక్షన్లు,జర్వం, జలుబు,దగ్గు, థైరాయిడ్, వాంతులు,విరోచనాలు,కామెర్లు, ఫిట్స్,న్యూమోనియా, రేడియంట్ వార్మర్,ఫోటో థెరపి,నెబులైజేషన్ తో పాటు అన్నిరకాల వ్యాక్సినేషన్లు,టీకాలు సిరి హాస్పిటల్ లో సౌకర్యం కలదు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరి సూపర్ క్లినిక్ డాక్టర్ బింగి శ్రీనివాస్ డాక్టర్ శ్రీనివాస్ కామిని డాక్టర్ దుర్గాప్రసాద్ చర్చ్ నిర్వాహకులు మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 12:** గిరిజల్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని గూడూరు మండలం చిన్న ఎల్లపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వారు విజయోత్సవ ర్యాలీ చేస్తున్న సందర్భంలో ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఉడుత అంజయ్య, జక్కు సాంబయ్య అను ఇద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకముగా గుగులోతు వెంకట్రాం నాయక్ పై అకారణంగా కులం పేరుతో అరే లంబాడి లంజా కొడకా అని తిడుతూ వివిధ పదజాలంతో దురుసుగా ప్రవర్తించి తనపై కర్రలతో దాడి చేసి తన యొక్క వస్త్రాలను చించి వేసి, కింద పడేసి భౌతిక దాడి చేసి, హత్యాయత్నానికి ప్రయత్నించి, అంతుచూస్తాం అని బెదిరించి సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల లంబాడి గిరిజనులతో మహాధర్మం రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఉపేందర్‌ను వరించిన ఉపసర్పంచి పదవి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 12:** తర్జన భర్జనల మధ్య సాగిన ఉప సర్పంచ్ పదవి ఉపేంద్ర చారిని వరించింది. స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో వేమునూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వేమునూర్, రాము తండా, రత్య తండ, ఇస్లావత్ తండల లోని 8 వార్డులకు గాను 8 వార్డులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులే గెలవగా, శుక్రవారం గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉపసర్పంచ్ ఎన్నిక తర్జన బర్జనల సాగగా చివరకు ఆరో వార్డ్ సభ్యులు తంగేళ్లపల్లి ఉపేంద్ర చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గా ఎన్నిక కాబడిన ఉపేంద్ర చారి మాట్లాడుతూ తన పట్ల శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉమా మురళి నాయక్ చూపిన అభిమానానికి వందనాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వేమునూర్ గ్రామ సీనియర్ నాయకులు నల మాస వెంకన్న, మరికొంతమంది నాయకుల సహకారంతో తనకు ఉప సర్పంచ్ పదవి రావడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ మోహన్, తన తోటి వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# కొందుర్గు మండలం గంగన్న గూడ గ్రామ సర్పంచ్‌గా గెలిచిన తుప్పగూడెం విక్రమ్ రెడ్డి

### - 170 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా ఘనవిజయం



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం గంగన్న గూడ గ్రామంలో 170 ఓట్ల భారీ మెజార్టీతో తుప్పగూడెం విక్రమ్ రెడ్డి భారీ విజయం సాధించారు. గంగన్న గూడ గ్రామను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలను వెల్లడించారు. పట్టణానికి దీటుగా గంగన్న గూడ గ్రామను మారుస్తామని విక్రమ్ రెడ్డి అన్నారు. గ్రామంలోని రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారాన్ని ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటానని చెప్పారు. ప్రతి కుటుంబం పురోగతిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అందించే పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. గంగన్న గూడ ఆదర్శ గ్రామ గా తీర్చిదిద్దుతనని స్పష్టం చేస్తూ, యువతకు అవకాశాలు, మహిళలకు గౌరవం, వృద్ధులకు భరోసా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. విక్రమ్ రెడ్డి విజయం గ్రామ ప్రజల ఆశలు, విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఆయన నాయకత్వంలో నూతన అభివృద్ధి దిశగా పయనిస్తుందనే నమ్మకం గ్రామంలో వ్యక్తమవుతోంది.

## నల్లగుట్ట తండలో అతి పిన్న వయస్కురాలు గుగులోత్ హేమలత సర్పంచ్‌గా ...

**22 ఏళ్ళ వయస్కురాలు సర్పంచ్ హేమలత స్థానిక అభివృద్ధికి నిశ్చయంతో**

**ఉపసర్పంచ్‌గా లక్ష్మణ్ ఎన్నిక, వార్డు యువకుల సంబరాలు**

**స్థానిక పార్టీ నాయకులు, యువకులు, వార్డు సభ్యులతో ఘన ఆహ్వానం**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** మండలంలోని నల్లగుట్ట తండలో ఈసారి జరిగిన స్థానిక ఎన్నికల్లో గుగులోత్ హేమలత శ్రీను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా విజయం సాధించగా, ఆమెకు 22 సంవత్సరాలు మాత్రమే. తండా ఎస్టీ మహిళ కావడంతో, అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో దిగిన హేమలత, తండావాసుల మద్దతుతో ఘన విజయం సాధించింది.తండావాసులు ఆమె విజయం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజలకు అందుబాటులో ఉండి, తండా అభివృద్ధికి కృషి చేస్తాను" అని హేమలత తెలిపారు.సర్దుబాటు ప్రకారం, ఉపసర్పంచ్‌గా గుగులోత్ లక్ష్మణ్, రెండో వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారి విజయం పట్ల తండా యువకులు ఘన సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత, ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.తండలో యువతను ప్రోత్సహించే విధంగా, కొత్త నాయకత్వం ప్రజాసేవలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

## మోత్కులగూడ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు గణసన్మానం

**సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండదండలతో ఘనవిజయం**



**తొలి అక్షరం/షాద్‌నగర్, డిసెంబర్ 12:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, ఉపసర్పంచ్ వానరాసి నరసింహ, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ నరసింహతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గణ సన్మానం చేస్తూ అభినందించారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సాధించిన ఘనవిజయం ప్రజలు తమ నాయకత్వంపై చూపిన నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ అభివృద్ధి, గ్రామంలో ప్రాథమిక వసతుల విస్తరణ, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో తాను ఎల్లప్పుడూ వారి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.గ్రామ ప్రజలకు దగ్గరగా ఉండి సేవ చేయడానికి అవకాశం ఇచ్చినందుకు సర్పంచ్ లావణ్య రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు కూడా గ్రామ సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు.ఈ సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## నెక్కొండలో అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన సదస్సు





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోస్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా సాగాలనే లక్ష్యంతో నెక్కొండ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎన్నికల అధికారి, ఎంపీడీవో యసం లావణ్య మాట్లాడుతూ"అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి. ఖర్చుల వివరాలను సమయానికి, నిజాయితీగా ఎన్నికల అధికారులకు తెలియజేయాలి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రత్యర్థులు మీ ఖర్చులను బయటపెడితే మీకే ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి నియమ నిబందనలు గౌరవించి ఎన్నికల ప్రక్రియను అందరూ కలిసి సజావుగా కొనసాగించాలి" అని సూచించారు.అభ్యర్థులు ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా వ్యవహరించాలని ఆమె హితవు పలికారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ దయాకర్, ఎన్నికల ఖర్చుల నిర్వహణ అధికారి శాంతి కిరణ్ ఇతర అధికారులు సర్పంచిగా వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం బీజేపీ యువనేత వేల్పుల సందీప్ సంచలన నిర్ణయం.. సర్పంచ్ విజయం తర్వాత కాంగ్రెస్ కండువా!

**ఎమ్మెల్యే మురళి నాయక సమక్షంలో అధికార పార్టీ శరణు**

**సందీప్ అడుగుతో సీతారాంపురం రాజకీయ సమీకరణాలు తలకిందులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో రాజకీయ ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగింది. గ్రామ రాజకీయాల్లో బీజేపీ ముఖచిత్రంగా నిలిచిన వేల్పుల సందీప్, నిన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ పదవిని విశేష మెజార్టీతో కైవసం చేసుకుని, అందరికంటే ముందుగా గ్రామ ప్రజల అభిమానం గెలుచుకున్నారు.అయితే విజయం అనంతరం సందీప్ తీసుకున్న నిర్ణయం గ్రామంతో పాటు మండల రాజకీయాల్లో కూడా సంచలనం రేపింది. బీజేపీకి చెందిన ఆయన, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎమ్మెల్యే మురళి నాయక సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని అధికార పక్షంలో చేరిక అయిపోయారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ "నా సీతారాంపురం గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకం నాకు పెద్ద బలం. ప్రజల అభివృద్ధే నా ఏకైక ధ్యేయం. కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా మా ఎమ్మెల్యే మురళి నాయక మార్గదర్శకత్వం ఉంటే గ్రామానికి మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నాను" అని స్పష్టం చేశారు.

## హనుమాన్ సమితి చొరవతో కొండేటి నగేష్ రెడ్డి దాతృత్వం!

**అనాథ కుటుంబానికి అండగా హనుమాన్ సమితి**

**మల్యాల మనుష బతుకు పోరాటానికి సహకరించాలని కన్నీటి విజ్ఞప్తి!**

**ఆదర్శనీయ దాతృత్వం: కొండేటి నగేష్ రెడ్డి (వెంకట్ రాములు ) తొలి అడుగుగా రూ. 5 వేల విరాళం!**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన దయార్ద్ర హృదయం, నిస్వార్థ సేవ అనేవి నిఘంటువులోని పదాలు కావు, అవి హనుమాన్ స్వచ్ఛంద సేవ సమితి నిత్యం ఆచరించే జీవిత సత్యాలు.మన గ్రామంలోని పాలాభిదాల మహేష్ గారి కుటుంబంలో విషాదం ఆవరించింది. వారి కోడలు, నిండు యవ్వనంలో ఉన్న మల్యాల మనుష (గ్రామ ప్రజలు ప్రేమగా 'పాప' అని పిలుస్తారు) ఒక కిడ్నీ పూర్తిగా చెడిపోవడంతో దానిని తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కిడ్నీ ఆపరేషన్ మరియు తదనంతర చికిత్స కోసం మొత్తం సుమారు రూ. 10 లక్షలు అవసరం కాగా, ఇప్పటికే ఈ నిరుపేద కుటుంబం తమ ఆస్తులు అమ్ముకొని, అప్పులు చేసి రూ. 4 లక్షలు ఖర్చు చేసింది. మిగిలిన రూ. 6 లక్షలు సేకరించడం వారికి సముద్రం దాటడం లాంటిదిగా మారింది.స్వచ్ఛంద సమితి చొరవ – తొలి దాత స్పందన:మనుష యొక్క గుండెకోతను ఆలకించిన హనుమాన్ స్వచ్ఛంద సేవ సమితి తక్షణమే రంగంలోకి దిగింది. దాతల కోసం అన్వేషిస్తున్న తరుణంలో, గ్రామానికి చెందిన ప్రముఖ దాత కొండేటి నగేష్ రెడ్డి (తండ్రి: కొండేటి వెంకట్ రాములు ) ఆపదలో ఉన్న ఆ పాపను ఆదుకోవడానికి తొలి అడుగుగా, ఆయన రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) సమితికి విరాళంగా అందించారు. ఇది కేవలం డబ్బు కాదు, ఒక నిస్సహాయ ప్రాణానికి అందించిన ఆశ.దయ చేసి రండి... ప్రాణాలు నిలపండి!ఈ సందర్భంగా, హనుమాన్ స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు కళ్ళు చెమర్చారు. "ఒక యువతి బతుకు పోరాటంలో ఉంది. ఆమెకు మీ 100 అయినా, 1,000 అయినా ఒక ప్రాణాన్ని నిలబెట్టే ఔషధంతో సమానం. దయచేసి, తోచినంత సహాయం చేసి, ఈ ధర్మకార్యాన్ని ముందుకు నడిపించండి. మీ దాతృత్వాన్ని, మీ సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోము," అంటూ దాతలందరికీ ఉద్వేగభరితమైన విజ్ఞప్తి చేశారు.దాతలు తమ విరాళాలను అందించడానికి హనుమాన్ స్వచ్ఛంద సేవ సమితిని సంప్రదించవచ్చు.సదా మీ సేవలో మీ హనుమాన్ స్వచ్ఛంద సేవా సమితి............ రాజుల కొత్త పెల్లి జైశ్రీరామ్

## రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరు పెంచిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**● పెద్దవంగర ఎర్రబెల్లి అడ్డా అంటూ ప్రసంగాలు**





**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్12:** మండలం లోని పెద్దవంగరఅవుతాపురం రాజమౌన్సింగ్ తండా పోచంపల్లి బొమ్మకల్ వడ్డే కొత్తపల్లి గ్రామ పంచాయతీలలో స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామ పంచాయతీల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి. నెమరుగోమ్ములు వేణుగోపాల్ రావు. శ్రీరామ్ సంజయ్. శ్రీరామ్ సుదీర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కేశబోయిన కుమార్ మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్. వడ్డేకొత్తపెల్లి సర్పంచ్ అభ్యర్థి దాంతలపెల్లి పరశురాములు. దంతలపెల్లి జనార్దన్.యూత్ నాయకులు కేశబోయిన సుభాష్ చంద్ర బోస్.సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చెరువు ముందు తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీనుల మనోగతం



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 12:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నెక్కొండ మండల కేంద్రంలో చెరువు ముందు తండా గ్రామ కాంగ్రెస్ అధికార పార్టీ అభ్యర్థి కునుసోతు మంగమ్మ -శ్రీను లు తొలి అక్షరంతో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చెరువు ముందు తండా గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యల పైన గ్రామ అభివృద్ధి పైన పలు అంశాలను వివరించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ సమస్యలు అనేకం. గత పరిపాలనలో జరిగిన అన్యాయం వలన తమ గ్రామం నియోజకవర్గంలోనే వెనుకబడి ఉందని కనీస సౌకర్యాలు అవకాశం లేకుండా పోయిందని, కనీసం చనిపోయిన వ్యక్తిని కాటివరకు మోసకెళ్లే దారులు కూడా సరిగా లేవని,పొలాలకు వెళ్లేటువంటి రైతులకు బాటలు లేవని, గత ప్రభుత్వంలో ఇండ్లు, రేషన్ కార్డులు పోడు పట్టాలు ఇప్పిస్తామని అందరిని మభ్యపెట్టి పది సంవత్సరాలు గడిచిన పరిపాలనలో ఏ తండా కు లాభం జరగలేదు. అందుకే ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏనుముల రేవంత్ రెడ్డి నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ప్రియతమ నాయకులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో చెరువును తండాకు అభివృద్ధి జరుగుతుందని నమ్ముతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి కాంక్షిస్తూ ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీకి మరియు వార్డు నెంబర్లను తప్పనిసరిగా గెలిపించాలని కోరడం జరిగింది.గతంలో కూడా కునుసోత్ తండకు దారి లేదు. చెరువు అలుగు నీళ్ళు పోయే దారి వింటే వెళ్లే వాళ్ళం దానికి మొరం పోయించి రోడ్డు పునరుద్ధరణ కేవలం కునుసోతు శీను ద్వారా మాత్రమే జరిగిందని గత ఐదు సంవత్సరాలలో మాత్రం మిగతా ఏ తండాల్లో కూడా అభివృద్ధి కుంటు పట్టిందని అందుకు గాను ఏకగ్రీవం లేకుండా ఎన్నికలలో ఓట్ల ద్వారా మాత్రమే అభివృద్ధిని సాధ్యమవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశ్చర్యతో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అండ దండలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కున్సోత్ మంగమ్మా- శ్రీను ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన- తండా మన గ్రామపంచాయతీ అభివృద్ధికై అభ్యర్థి మంగమ్మా శ్రీను ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన తండా మన పంచాయతీ తీర్చిదిద్దుకునే బాధ్యత అధికార కాంగ్రెస్తోనే సాధ్యమని మనవి చేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దంతలపెల్లి రవిని గెలిపించాలి

**● గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే..**

**● నన్ను ఆశీర్వదించండి నేను గ్రామాన్ని తీర్చి దిద్దుతాను**

**● వడ్డేకొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాంతలపెల్లి రవి**




**పెద్దవంగర డిసెంబర్ 12 తొలి అక్షరం:** మండలం లోని వడ్డేకొత్తపెల్లి గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి దంతలపెల్లి రవి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు అంతే కాకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు రెండు కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి చేశారని అన్నారు ప్రజా ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు గ్రామంలో అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కల్యాణ లక్ష్మి ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల వరకు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్క పార్టీ రైతు పార్టీ అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాలభైరవ జయంతి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు

హన్మకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాలభైరవ దేవస్థానంలో భక్తుల కొలహలం

అనగాష్టమి,కాలభైరవ అష్టమి సందర్భంగా కాలభైరవ జయంతి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు

సిద్దుల గుట్టపైన కొలువైన కాలభైరవ దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

దేవాలయం ప్రాంగణం మొత్తం బంతి పూలతో అలంకరణ..

భైరవుడ్ని దర్శించుకుంటే ఎలాంటి దోషాలు ఉన్నా తొలగిపోతాయని భక్తుల నమ్మకం

తెల్లవారుజాము నండి దర్శనాల కోసం క్యూ లైన్ లలో వేచి ఉన్న భక్తులు

దర్శనం కోసం రెండు గంటల సమయం

మెట్ల మార్గం ద్వారా కొండ ఎక్కి కాలభైరవుని దర్శనం చేసుకుంటున్నా భక్తులు

భైరవాష్టమి సందర్భంగా కొండపైన భోజనాలు ఏర్పాటు

పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప స్వాములు

కుటుంబ సమేతంగా కాలభైరవుని దర్శించుకుంటున్న ఓరుగల్లు ప్రజలు.



**తొలి అక్షరం/హనుమకొండ:** హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దులు గుట్టలో స్వయంభుగా వెలసిన కాలభైరవుని దేవస్థానంలో ఈరోజు కాలభైరవ జయంతి సందర్బంగా భైరవష్టమి ఘనంగా నిర్వహించారు.కాలభైరవ దేవాలయ ప్రధాన పూజారి వినయ్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 3 గంటల నుండి కాలభైరవునికి అభిషేకాలు నిర్వహించి,అనంతరం అర్చనలు,అలంకరణ చేసిన తరువాత భక్తుల దర్శనార్థలు ఏర్పాటు చేశారు.కొండపై కొలువైన కాలభైరవుని దర్శించుకోవడానికి ఓరుగల్లు నగర ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.దేవాలయాన్ని పూర్తిగా బంతిపూలతో అద్భుతంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో వేలాది మంది ఈ రోజు కాలభైరవుడ్ని దర్శించుకున్నారు.అనగాష్టమి,భైరవాష్టమి రోజున కలభైరవ జయంతి రోజున జరిగే ప్రత్యేక యజ్ఞాలు కూడా నిర్వహించడంతో భక్తులు యజ్ఞంలో కూడా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.కాలభైరవాష్టమి సందర్భంగా భైరవుడ్ని దర్శించుకుంటే ఎలాంటి దోషాలు ఉన్నా తొలగిపోతాయని నమ్మకంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.అనంతరం అక్కడ మహాన్నదానంలో పాల్గొని ప్రసాదాలు కూడా స్వీకరించారు.భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్ధుని గుట్ట మొత్తం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లలో రెండు గంటలకు పైగా వేచి ఉండి కాలభైరవుని దర్శించుకున్నారు.అదేవిధంగా గ్రహదోషాలు,కుజ దోషాలు,ఎలాంటి ఉన్నా కూడా తొలగిపోవాలని భైరవ దీపాన్ని వెలిగించారు. ప్రతి నెల అష్టమి, అమావాస్య పర్వదినాన నిర్వహించే అభిషేక అర్చనలలో ప్రత్యేకంగా భక్తులు పాల్గొని దోషాలు తొలగించుకొని పిల్లలు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆ దేవున్ని ప్రార్థించారు. కాలభైరవి జయంతి ఉత్సవాలలో పెద్ద ఎత్తున మహిళలు కుటుంబ సమేతంగా వచ్చి దర్శనాలు చేసుకొని పూజల్లో పాల్గొన్నారు.స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్,53వ డివిజన్ సోదా కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## బంజర ఉప సర్పంచ్ గుండెపాక సోమనర్సయ్య మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను కలిసారు

పార్టీ నాయకుల సమక్షంలో అభినందనలు స్వీకరించిన గుండెపాక

మహబూబాబాద్‌లో ఘనంగా సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** బంజర గ్రామానికి నూతనంగా ఉప సర్పంచ్‌గా ఎన్నికైన గుండెపాక సోమనర్సయ్య ఇటీవల మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశంకర్ నాయక్ గుండెపాకకు అభినందనలు తెలిపారు. పార్టీ వార్డ్ సభ్యులు మాలోత్ సైదులు, బోడ కొమరేష్, బోడ నవీన్, బానోత్ వినోద్ రాంజీ, సీనియర్ నాయకులు బోడ నరసయ్య, మాలోతు రమేష్, బానోతు కిషన్, మాలోత్ బద్రు, శంకర్, నవీన్, రాజు, అలాగే మాజీ వార్డ్ సభ్యులు జామ్లా తోపాటు అనేక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్‌కు ఘన సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 12:** నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ గోవింద అశోక్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.మాజీ సర్పంచ్ గోవింద అశోక్, మరియు ఎన్కిరాల నరసింహ గౌడ్, సిద్దు, కె శేఖర్, జె మలయ్య, కే సత్యం, జె శేఖర్, ఎన్ శ్రీశైలం, కే ఆంజనేయులు, అశోక్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో ఉంటూ... ప్రజల కోసం పనిచేస్తా...

కుర్వగూడ సర్పంచ్ అభ్యర్థి బంగరంపల్లి వనిత వేంకటేష్

బ్యాటు గుర్తుతో బరిలోకి ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తున్న ప్రచారం

యువత, మహిళలు, వృద్దులు, పెద్దలు అందరి అండతో గెలుపు దిశగా పయనిస్తున్న వనిత

బంగరంపల్లి వనిత వేంకటేష్ ప్రచార హెూరు...

ప్రజా సంక్షేమం కోసం నా చివరి శ్వాస వరకు పోరాడుతా!'

ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తున్న ప్రచార పటిమ





**తొలి అక్షరం/షాబాద్, డిసెంబర్ 12:** ప్రస్తుతం జరుగుతున్న కుర్వగూడ గ్రామ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా, సర్పంచ్ అభ్యర్థి బంగరం పల్లి వనిత వేంకటేష్ తన ఎన్నికల ప్రచారంతో గ్రామంలో సునామీ సృష్టిస్తున్నారు. ఆమె ఎన్నికల గుర్తు బ్యాటుకు లభిస్తున్న ఆదరణ, ఆమె చేస్తున్న వాగ్దానాలు గ్రామంలో హాట్ టాపిక్‌గా మారాయి.**ప్రజా సేవలోనే నా జీవితం** గడపగడపకు తిరుగుతూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తున్న వనిత "ప్రజల మధ్యలో ఉంటూ, నిత్యం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే నా రాజకీయ జీవిత పరమార్థం. కేవలం పదవి కోసం కాదు, ప్రజలందరి కోసం పనిచేస్తా" అని ఉద్వేగంగా తెలిపారు. ఆమె మాటల్లోని చిత్తశుద్ధి, నిబద్ధత ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి."ప్రజాసేవే నా ఏకైక లక్ష్యం, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే నా సంకల్పం. కుర్వగూడ ప్రజల సంక్షేమం కోసం నా ఆరాటం నిరంతరం కొనసాగుతుందని ఆమె అన్నారు. నా చివరి శ్వాస వరకు ప్రజల కోసం, గ్రామ అభివృద్ధి కోసం పోరాడుతాను" అని వనిత ప్రచారం సందర్భంగా బలంగా నొక్కి చెప్పారు.**అభివృద్ధే ప్రధాన అజెండా** కుర్వగూడ గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన అజెండా అని వనిత ప్రకటించారు. ముఖ్యంగా, గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రోడ్ల నిర్మాణం, మహిళలకు ఉపాధి కల్పన, యువతకు క్రీడా సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వివరించారు. తన ప్రత్యార్థుల కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత నలభై ఏళ్ల నుంచి రాజకీయంగా వారి కుటుంబమే ఎదుగుతుంది తప్ప గ్రామంలో ఎవరికీ న్యాయం జరగడం లేదన్నారు. వనిత ఇచ్చిన హామీలు అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి.**అపూర్వ జనసందోహం** వనిత ఎన్నికల ప్రచారానికి యువత నుండి లభిస్తున్న మద్దతు విశేషం. గ్రామంలో మార్పు కోరుకుంటున్న యువతరం ఆమె వెంట నడుస్తోంది. అలాగే, మహిళలు పెద్ద సంఖ్యలో ఆమెను ఆశీర్వదించడానికి ముందుకు వస్తున్నారు. వృద్ధులు, పెద్దల ఆశీస్సులు, అనుభవం గల వారి మార్గదర్శకత్వంతో వనిత ఖచ్చితంగా గెలుపు దిశగా పయనిస్తున్నారని ఆమె మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచారం తీరు, ప్రజల్లో ఆమెకు లభిస్తున్న అపూర్వ ఆదరణ చూస్తుంటే, ఇతర ప్రత్యర్థి అభ్యర్థులకు తీవ్రమైన వణుకు పుట్టిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కుర్వగూడ ప్రజలు ఈసారి మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పు వనిత ద్వారానే సాధ్యమని విశ్వసిస్తున్నారని ఎన్నికల విశ్లేషకులు చెబుతున్నారు.

## గంగన్నగూడ సర్పంచ్‌గా గెలుపొందిన విక్రం రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



గంగన్న గూడ గ్రామ సర్పంచ్‌గా గెలిచిన తుప్పగూడెం విక్రమ్ రెడ్డి

170 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా ఘనవిజయం

సర్పంచ్ గా గెలుపొందిన తుప్పగూడెం విక్రం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎలక్ట్రానిక్ మీడియా టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందర్గు మండలం గంగన్న గూడ గ్రామంలో 170 ఓట్ల భారీ మెజార్టీతో తుప్పగూడెం విక్రమ్ రెడ్డి భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా గంగన్నగూడ గ్రామ సర్పంచ్ గా గెలిచిన విక్రం రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గంగన్న గూడ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తుప్పగూడెం విక్రమ్ రెడ్డి , వార్డ్ సభ్యులు, గ్రామ ప్రముఖులు స్థానిక శాసనసభ్యులు శంకర్ ను ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచ్ విక్రమ్ రెడ్డి , సభ్యులు ఎమ్మెల్యే ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు వారు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో తాగునీటి సమస్య, రహదారులు,పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనపై పాలకవర్గం ఎమ్మెల్యే గారితో చర్చించినట్లు తెపారు. నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే,గంగన్న గూడ గ్రామ సమగ్రాభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని యువకులు నాయకులు విక్రమ్ రెడ్డి శాలువతో సన్మానించారు. విక్రమ్ రెడ్డి , వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.మరియు గంగన్నగూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన టి డబ్ల్యూ జేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మీ దీవెనలు... అభిమానాలతోనే ఈ ఘన విజయం....



గెలుపుకు సహకరించిన అభిమానులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి శుభాభివందనాలు

నర్సప్పగూడ గ్రామ సర్పంచ్‌గా

కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులు

**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 12:** స్థానిక సంస్థల ఎన్నికలలో నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బలపరిచిన అభ్యర్థి కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులు కు స్పష్ట మైన తీర్పు అందించారు. ఈ రోజు నన్ను గెలిపించిన ప్రతి తల్లికి,ప్రతి యువకుడికి,ప్రతి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ఒక్కో ఓటు నా మీద పెట్టిన విశ్వాసానికి ప్రతీక. ఆ విశ్వాసాన్ని ఎప్పటికీ దెబ్బతిననివ్వను. మీ కోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తాను.మీరు నన్ను ఆశీర్వదించడంతో ఈ విజయాన్ని సాధించాను.ఇది మన అందరి విజయమన్నారు. విజయోత్సవ సభలో మాట్లాడుతూ... అందరికీ అందుబాటులో ఉండే పారదర్శక పాలన,గ్రామం అభివృద్ధి కోసం ప్రతి సమస్యను ప్రాధాన్యతగా పరిష్కారం,నీరు , రహదారులు , విద్య , ఆరోగ్య రంగాల్లో మంచి మార్పులు తీసుకొస్తానని,మహిళలు, యువత, రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామన్నారు.నర్సప్పగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేల ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. సమయపాలనకు అనుగుణంగా బస్సు నడిచేలా ఏర్పాటు అయ్యేలా చూస్తామని తెలిపారు. రాజేశ్వరి విజయం గ్రామ ప్రజల ఆశలు, విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఆమె నాయకత్వంలో నర్సప్పగూడ నూతన అభివృద్ధి దిశగా పయనిస్తుందనే నమ్మకం గ్రామంలో వ్యక్తమవుతోంది.అనంతరం ఎనిమిదో వార్డు సభ్యుడు మొండె కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.... మార్పు కోసం ఓటు తో గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ సహకారాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యత నాది. ఓటు తో మీ బాధ్యత తీర్చుకున్నారు. సేవ తో రుణం తీర్చుకుంటానని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



## చిరుమర్తి ప్రచారంతో ఊపందుకున్న
# స్థానిక ఎన్నికల సమరం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** స్థానిక పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి మిర్యాల మల్లేష్ గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి వ్యక్తిని కలిసి తాము చేసిన అభివృద్ధి చేయాల్సిన పనులను వివరిస్తూ తమ అభ్యర్థికి ఎందుకు ఓటెయ్యాలో వివరించారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన మిర్యాల మల్లేష్ గతంలో వార్డు సభ్యులుగా చేసిన అనుభవంతో సర్పంచ్ బరిలో ఉన్నారని,తనకి గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్నటువంటి సమస్యలపై పూర్తి అవగాహన అవగాహన కలిగి ఉన్నందున తాను భవిష్యత్తులో చేయాల్సిన పనులపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని,ప్రజలు తమ ఓటుతో ఆయనని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బద్దం.
## యాదమ్మ- యాదగిరిని గెలిపించండి
### - నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బద్దం యాదమ్మ – యాదగిరి కి వార్డు సభ్యులకు మద్దతుగానకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రచారం నిర్వహించినారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించాలని తెలిపినారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంబాల. వెంకన్న మాజీ సర్పంచ్లు చిల్లర కైలాసం శంభాల ముత్తయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం:
## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏ. పరమేష్ లక్ష్మపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బత్తుల జ్యోతి – నవీన్ కి వార్డు సభ్యులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే

# అదే దూకుడు.. అదరగొట్టిన అశోకుడు..

**లింగారెడ్డిగూడెం అశోక్ కి ఉప సర్పంచ్**
**వార్డు సభ్యుడుగా ఘనవిజయం..**
**లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ గా ఎన్నిక..**
**ఎమ్మెల్యే శంకర్ ఆశీస్సులతో ఎగిరిన అశోక చక్రం..**
**లింగారెడ్డిగూడెం ద్వితీయ పౌరుడిగా అశోక్ కు పట్టం..**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 12:** ఆటా నాదే.. వేటా నాదే.. అంటూ రంగంలోకి దిగాడు.. వార్డు సభ్యుడిగా పోటీలో ఉన్నాడు.. మరోవైపు సర్పంచ్ అభ్యర్థికి పూర్తిస్థాయిలో సహకారం అందించి అతని గెలుపుకు కృషి చేశాడు.. తాను కూడా వార్డు సభ్యుడిగా విజయం సాధించి ప్రస్తుతం పల్లె ద్వితీయ పౌరుడిగా ఎన్నికయ్యాడు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు అశోక్ ప్రస్థానం ఇది. మొదటినుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అన్ని విధాలా అండగా ఉంటూ నాయకుడిగా తనదైన ముద్ర వేసిన లింగారెడ్డిగూడెం అశోక్ సర్పంచిగా పోటీ చేయాలని ఆలోచించినప్పటికీ గ్రామంలో రిజర్వేషన్ కేటగిరీ కింద ఆ స్థానం ఎస్సీలకు వెళ్లడంతో వార్డు సభ్యుడిగా పోటీ చేశాడు. అభ్యర్థి ఎంసీ రాజుకు అన్ని విధాల సహకరించి అతని గెలుపుకు కృషి చేయడమే కాకుండా వార్డు సభ్యుడిగా విజయం సాధించి భేష్ అనిపించుకున్నాడు. గ్రామ సర్పంచ్ విజయం కోసం చిత్తశుద్ధితో శ్రమించిన అశోకుడిని డిప్యూటీ సర్పంచిగా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు. దీనితో ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. **గ్రామ అభివృద్ధికి కృషి..లింగారెడ్డిగూడెం అశోక్** లింగారెడ్డిగూడెం



గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా లింగారెడ్డిగూడెం గ్రామ ఉప సర్పంచ్ "లింగారెడ్డిగూడెం అశోక్" అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని, ఆయన అండతో, సర్పంచ్ పిసి రాజుకు అండగా ఉంటూ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. తనను ఓటు వేసి గెలిపించిన గ్రామ ఓటర్లు, అదేవిధంగా ఉపసర్పంచ్ కావడానికి తనకు మద్దతు ఇచ్చిన వార్డు సభ్యులందరికీ, గ్రామ పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెల్లా శ్రీకాంత్ రెడ్డి తదితర మిత్ర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఉన్నతికి మొదటి నుంచి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటమి పలకరించినా...
# వెనుకడుగు వేయని అనిల్!

**● ఎన్నికల్లో ఓడినా ఎర్రబెల్లిగూడెం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా: మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ ● రూ. 2.9 కోట్ల నిధులతో గ్రామాభివృద్ధి: 'ప్రజా సేవలో ఆస్తులు పోగొట్టుకున్నా, సంపాదించుకోలేదు'**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 12:** నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎర్రబెల్లిగూడెం: గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిని చవిచూసినప్పటికీ, ఎర్రబెల్లిగూడెం గ్రామ ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి గ్రామ అభివృద్ధి, ప్రజా సేవనే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. అనిల్ మాట్లాడుతూ **ఎంపీటీసీగా భారీ అభివృద్ధి:** 2019లో ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీగా గెలిచిన అనిల్, తన హయాంలో గ్రామానికి చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు: **రూ. 2 కోట్ల 90 లక్షల నిధులు:** సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వాటర్ పైపులైన్ పనుల కోసం ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేయించారు. **సొంత ఖర్చుతో నిర్మాణాలు:** రూ. 2.50 లక్షల స్వంత ఖర్చుతో ముత్యాలమ్మ తల్లి గుడికి భక్తుల కోసం సీసీ రోడ్డు వేశారు. అలాగే, రైతు వేదిక నిర్మాణానికి కూడా ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా, తన సొంత డబ్బులు ఖర్చు చేశారు. **నిరంతర ప్రజా సేవ:** అభివృద్ధి పనులతో పాటు, సంక్షేమంలో కూడా అనిల్ చురుకుగా పాల్గొన్నారు. ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ చెక్కులు ఇప్పించడం, విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఆపదలో ఉన్నవారికి వైద్య సహాయం అందించడం, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్లు ఇవ్వడం వంటి సేవలను కొనసాగించారు. **ప్రజలకు అందుబాటులో అనిల్:** "ప్రజా సేవలో ఆస్తులు పోగొట్టుకున్నాను తప్ప, సంపాదించుకోలేదు. ఎర్రబెల్లిగూడెం ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటాను. ప్రజా సేవకు అంకితం అవుతాను," అని అనిల్ పేర్కొన్నారు.

## గెలిచిన అభ్యర్థులను సన్మానించిన కంచర్ల
## భూపాల్ రెడ్డి నల్గొండ మాజీ శాసనసభ్యులు





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. తిప్పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో కంచర్ల మాట్లాడుతూ.. ప్రజల కోసం పార్టీ కోసం నమ్మకంగా పనిచేసే సమర్థులైన వ్యక్తులను పార్టీ అభ్యర్థులుగా... సూచించాలని, ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలను నాయకులను కోరారు.. గతంలో కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవని, వారిని నమ్మి పార్టీ చేతుల్లో పెడితే తీరా అసెంబ్లీ ఎన్నిక సమయంలో వెన్నుపోటు పొడిచి పార్టీకి ద్రోహం చేశారని. ఈసారి అలా మోసపోకుండా పార్టీ నమ్మకమైన వ్యక్తులను అభ్యర్థులుగా నియమించుకోవాలని కోరారు. రాష్ట్రప కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల్లో చులకన అయిందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.. ఇంకా ఈ సమావేశంలో... నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు లొడంగి గోవర్ధన్, గోదావరి గూడెం మాజీ ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డి, తండు నరసింహ,, కందుల లక్ష్మయ్య, రైతు బంధు కమిటీ జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు వనపర్తి జ్యోతి మహిళా అధ్యక్షురాలు కోంద్ర స్వరూప, పార్టీ కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, ఉద్యమ నాయకుడు శిరసవాడ సైదులు, కంచర్ల విజయ, కొమ్ముగిరి, తదితరులతో పాటు భారీ ఎత్తున మండల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో
# ఆర్యవైశ్య సర్పంచులకు ఘన సన్మానం




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 12:** షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల్ గూడూరు గ్రామపంచాయతీ సర్పంచిగా నూతనంగా ఎన్నుకోబడిన ఉప్పల దయానంద్ గుప్తకు మరియు ఫరూక్నగర్ మండల్ భీమారం నూతన సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎల్ కుర్తి గీతా వీరేశం కు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది గెలుపొందిన సర్పంచ్లను రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో రాణించి ప్రజాసేవలో నిస్వార్ధంగా సేవ చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు అదేవిధంగా ఆర్యవైశ్యులకు సమాజంలో మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా, ఫరూక్నగర్ మండల మాజీ అధ్యక్షులు అ నుమరి మురళీధర్ గుప్తా,మెంబర్షిప్ కమిటీ చైర్మన్ జిల్లా మల్పెద్ది శ్రీనివాస్ గుప్తా,జిల్లా యువజన సంఘము కోశాధికారి సామజికకార్యకర్త నీల రవీందర్ పాల్గొన్నారు.

# మల్లారెడ్డిని గెలిపించండి..
# కొమ్మాయిగూడెం అభివృద్ధి చేస్తా...





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి వార్డు సభ్యులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# గరిక సత్యనారాయణను గెలిపించండి:
# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 12:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గరిక సత్యనారాయణ వార్డు సభ్యులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



# పెద్ద ముప్పారంలో పోలీసుల కవాతు

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 12:** మండల కేంద్రంతోపాటు మండలంలోని పెద్దమ్మ పారం దాట్ల గ్రామంలో శుక్రవారం స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ ఈనెల 14ల ఎన్నికలు ఉండడంతో పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు మండల ప్రజలు శాంతికి బంధం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ నెల 14 వరకు 144 సెక్షన్ ఆయా గ్రామాల పోలింగ్ వద్ద ఏర్పాటు చేసినట్లు సూచించారు.


# సమిష్టి కృషివల్లే ఈ విజయం

**- గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తా...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 12:** సమిష్టి కృషివల్లే విజయం సాధించామని వేమునూరు గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వేమునూరు గ్రామపంచాయతీ పరిధిలోని వేమునూర్, రాము తండా, రత్య తండ, ఇస్లావత్ తండల పరిధిలో సర్పంచ్, 8 మంది వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సమిష్టి కృషి వల్లే ఈ విజయం సాధించామని నూతనముగా ఎన్నికైన సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఉపేంద్ర చార్యులు తెలిపారు. **క్లీన్‌షిప్‌కు వెంకన్న వ్యూహం** వేమునూర్ గ్రామ సర్పంచ్, 8 కి 8 వార్డులు కాంగ్రెస్ పార్టీ క్లీన్ షిప్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పూర్వ వేమునూరు గ్రామ సర్పంచ్ నల్లమాస వెంకన్న వ్యూహంతో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఈ విజయం సాధించామని వారు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరములలో ఇదే విధముగా సమిష్టిగా కలిసి పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ కుంభం వెంకట పాపిరెడ్డిని గెలిపించండి



**తొలి అక్షరం/వలిగొండ, డిసెంబర్, 12:** ఈరోజు వలిగొండలోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రోడ్ షో లో భాగంగా, తన తమ్ముడు కుంభం వెంకట పాపిరెడ్డిని గెలిపించాలని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి, అభివృద్ధికి బాట వేయాలని వలిగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, వలిగొండ చెరువును మినీ ట్యాంక్ బండ్ గాని, అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను అని సభ ముఖంగా చెబుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హొరాహొరీలో ప్రచారం ముగించిన బి ఆర్ఎస్ అభ్యర్థి పల్సం రమేష్



**తొలి అక్షరం :వలిగొండ, డిసెంబర్, 12:** వాడ వాడల కలియ తిరుగుతూ, కత్తర్ గుర్తుకు ఓటు వేసి భారీ సంఖ్యలో గెలిపించాలని, వలిగొండ పట్టణంలోని ప్రజలను, ఓటును అభ్యర్థించిన రమేష్, మీకు సేవకుడువై ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటానని, వరిగొండ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, నన్ను ఆదరించి వార్డు సభ్యులతో పాటు, గెలిపించాలని మనసారా కోరుకుంటున్నాం, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకాపై జిల్లా వైద్యాధికారులకు శిక్షణ






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్12:** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉపయోగించే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, వరంగల్‌లో శుక్రవారం జిల్లా వైద్యాధికారులు,సూపర్‌వైజర్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ...14 సంవత్సరాల వయసు పూర్తి చేసుకుని 15 సంవత్సరాల వయసు దాటని బాలికలను గుర్తించి, వారి వివరాలను యూవిన్ పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది వెంటనే మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీకి సిద్ధంగా ఉండాలని సూచించారు.అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ/ డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ...హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి త్వరలో ఆదేశాలు వస్తాయని తెలిపారు. అందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధి రాకుండా నివారించవచ్చని ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని వివరించారు.ఈ నెల డిసెంబర్ 18వ తేదీ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు జిల్లాలో కుష్టు వ్యాధి పై అవగాహన మరియు నిర్ధారణ కార్యక్రమాలను ఇంటింటి సర్వే ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహిస్తారని డాక్టర్ ప్రకాష్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్లు డాక్టర్ ప్రసన్న లక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్ ఇక్తార్ అహ్మద్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, ఇతర వైద్యాధికారులు, డిప్యూటీ డెమోలు, డీపీఎంఓలు, సూపర్‌వైజర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ ఆసుపత్రి చర్చి భూములకు దేవుడే దిక్కా?

- చర్చి ఆస్తులపై కోర్టు తీర్పును అమలు చేయరా...
- చర్చి ఆస్తులను కబ్జాదారుల చెర నుండి విడిపించాలి...
- ఏబీఎఫ్ఎమ్ఎస్ ప్రాపర్టీ కస్టోడియన్ మంద సురేందర్ బాబు
- బాప్టిస్టు సంఘాల నాయకుల సమావేశం..



**తొలి అక్షరం/హన్మకొండ, డిసెంబర్ 12:** ప్రభుత్వ రంగ వ్యవస్థలు ఉన్నత న్యాయస్థానాల తీర్పులను గౌరవించకుండా, అమలు చేయటంలో విఫలం అవుతున్నాయని అమెరికన్ బాప్టిస్టు ఫారెన్ మిషన్ సొసైటీ (ఏబీఎఫ్ఎంఎస్) ప్రాపర్టీ కస్టోడియన్, హనుమకొండ ఫీల్డ్ సెక్రెటరీ మంద సురేందర్ బాబు ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఏబీఎస్ఎంఎస్ ఆస్తులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ మిషన్ ఆసుపత్రి బాప్టిస్టు చర్చికి సంబందించి దేవుడి ఆస్తులను కబ్జాదారుల నుంచి విడిపించాలనే డిమాండ్ తో నగరంలోని ఉర్సులో గల తెలుగు బాప్టిస్టు చర్చిలో బాప్టిస్టు సంఘాల బాధ్యులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సురేందర్ బాబు మాట్లాడుతూ చర్చికి సంబందించిన వేల కోట్ల రూపాయల ఆస్తులను మూడు దశాబ్దాలుగా కాపాడడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఐతే కొందరు కబ్జాదారులు దేవుడి భూములపై కన్నేసి అక్రమంగా చొరబడ్డారని తెలిపారు. ఆక్రమణల పై ఉన్నత న్యాయస్థానాల్లో కేసు వేయగా మద్రాసు, ఏపీ, తెలంగాణ హై కోరుల్లో దేవుడి భూములు, ఆస్తులను ఏబీఎఫ్ఎమ్ఎస్, పీఏబీసీ ట్రస్టులకు సంబందించిన ఫీల్డ్ చర్చిలకే చెందుతాయని పలుమార్లు తీర్పులను వెల్లడించాయన్నారు. గతంలో ఉన్నత న్యాయ స్థానాల్లో కబ్జాదారులు సైతం తప్పులు ఒప్పుకొని మరోసారి చర్చి ఆస్తుల జోలికి రామని మద్రాసు హై కోర్టు అండర్టేకింగ్ ఇచ్చారని తెలిపారు. అయినప్పటికీ ఓరుగల్లు కన్స్ట్రక్షన్ ఫరమ్ పేరుతో మళ్ళీ తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. అండర్ టేకింగ్ చేసిన మార్టిన్ లూథర్ తో సహా మరో ముగ్గురు కలిసి డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసి 70 శాతం బిల్డర్కు ఇచ్చేలా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని మిగతా 30 శాతంలో దేవుడి పేరు చెప్పి ప్రైవేటు వ్యక్తులకు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. వీరిపై న్యాయ స్థానాల్లో కేసు వేయగా వారిపై నేరం రుజువైందని తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు పరుస్తూ హై కోర్టు తీర్పునిచ్చిందన్నారు. సదరు కబ్జాదారులు హై కోర్టు ఆర్డర్లను దాచిపెట్టి జిల్లా కోర్టులో ఎక్స్పార్టీ ఇంజక్షన్లను తీసుకోగా వాటిని సవాల్ చేస్తూ తాము కోర్టుకు ఆదారాలను చూపగా జిల్లా కోర్టులో సైతం కేసు కొట్టివేశాన్నారు. వెంటనే చర్చి భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని బాప్టిస్టు సంఘాలు రోడ్డెక్కడంతో వెంటనే కబ్జాదారులు హై కోర్టు నుండి స్టేటస్ కో తీసుకువచ్చారన్నారు. స్టేటస్ కో జిల్లా కోర్టు సూట్ తేలే వరకు అమలు అవ్వాల్సి ఉండగా జిల్లా కోర్టులో సైతం కేస్ డిస్మిస్ చేయటంతో స్టేటస్ కో కాల పరిమితి తీరిందన్నారు. 2007 నుండి చట్ట ప్రకారం అన్నీ హక్కులున్నా దేవుడి భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని వెల్లగొట్టలేక పోతున్నామని ఆవేదనద వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హౌజ్ కమిటీ మిషన్ ఆసుపత్రితో పాటు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ను సందర్శించి ఆక్రమణలు జరిగినది వాస్తవమే అని ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారని గుర్తు చేశారు. అయినప్పటికీ సదరు కబ్జాదారులు రాజకీయ, అధికారుల అండదండలతో ఇప్పటికీ అక్రమ నిర్మాణాలను వదిలి వెళ్ళటం లేదని ఆరోపించారు. కబ్జాలకు ఆజ్యం పోసిన కేసు అయిన నెల్లూరు లోక్ అదాలత్ ఆర్డర్ను రద్దు పరుస్తూ 2025 నవంబరు 30 న అమరావతి హై కోర్టు తీర్పును వెలువరించిందన్నారు. ఈ తీర్పు ద్వారా ఎట్టి పరిస్థితుల్లో కబ్జాదారులు చర్చి భూముల్లోకి అడుగు పెట్టవద్దని అయినప్పటికీ కబ్జాదారులు తమ రాజకీయ అండదండలతో కబ్జాలోనే ఉండటం న్యాయ స్థానాల తీర్పుల గౌరవానికి భంగం కలిగిస్తుందని విమర్శించారు. ఈ విషయంపై కలెక్టర్, పోలీస్ కమిషనర్లను కలిసి నివేదికలు సైతం అందించామన్నారు. త్వరలోనే తెలుగు బాప్టిస్టు సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. అక్రమదారుల నుంచి తమకు ప్రాణహాని ఉందని పోలీసు కమీషనర్ స్పందించి తమకు రక్షణ కల్పించి కోర్టు ఆదేశాలను అమలు పరచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్టు సంఘాల నాయకులు పోలెపాక సుమన్, ఎల్ ఉమాప్రభాకర్, ఆర్ జయప్రకాశ్, ప్రభాకర్, డాక్టర్ థామస్ ప్రభాకర్, కె విజయ్ కుమార్. ఏలియా గుండేటి, ఫాస్టర్లు సునిల్ పాల్, ప్రమోద్, రాజేంద్ర ప్రసాద్, రవి, మధు, రాజు, ప్రసంగి, సాల్మోన్, డాక్టర్ మౌనిక, కమలా యోబు, రజిత జీవన్, ఫీల్డ్, బాపిస్ట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయండి

**• జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**



**తొలి అక్షరం/ఖమ్మం, డిసెంబర్ 12 :** ఈనెల 20, 21 తేదీలలో ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ బల్లేపల్లి నందు జరిగేటువంటి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కోసం ఏర్పాటుచేసిన కమిటీ కన్వీనర్ల, సభ్యుల సన్నాహక సమావేశం శుక్రవారం సైన్స్ మ్యూజియంలోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు అన్ని మేనేజ్మెంట్ల, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు బాగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. అదేవిధంగా కమిటీ కన్వీనర్లు, సభ్యులను ఉద్దేశించి మాట్లా డుతూ.. ప్రతి కమిటీ సభ్యులు ఇది తమ సొంత కార్యక్రమంలా భావించి పాల్గొనాలని ప్రతి కమిటీ కన్వీనర్, సభ్యులు వారి వారి విధులు బాధ్యతలు తెలుసుకొని మసులుతూ జాగ్రత్తగా ఉండాలని మొత్తం మీద ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం ద్వారా విద్యార్థులకు ఒక శాస్త్రీయ ఆలోచన దృక్పథం పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్య తను తెలియజేయాలని కోరారు. సైన్సు ఎగ్జిబిట్ల పంపడం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ గూగుల్ ఫారం ని పంపడం జరిగిందని ఈ రిజిస్ట్రేషన్ ఫారం లింకుని 18వ తేదీ రాత్రి వరకు పూర్తి చేయా లని కోరారు. అదేవిధంగా ఎలాంటి ఆఫ్లైన్ ఎంట్రీలు, స్పాట్ ఎంట్రీలు ఉండవని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కో-ఆర్డినేట ర్ రామకృష్ణ, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంవో ప్రవీణ్ కుమార్,జిసిడిఓ రూబి, డీసీబీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సైన్స్ ఫెయిర్ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు,మండల విద్యాశాఖ అధికారులు శైలజాల క్ష్మి, శ్రీనివాసరావు, రాములు వెంకటేశ్వర్లు, వీరస్వామి, మురళీ మనోహర్ రావు, ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు, వివిధ యూనియన్ల రాష్ట్ర, జిల్లా కమిటీ బాధ్యులు, సబ్జెక్టు ఫోరంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్..



హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.




# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైయిక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని
ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

# వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ పిటిషన్



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో, ఈ-కామర్స్ వేదికలలో తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే పోస్టులు వైరల్ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆయా పోస్టులను వెంటనే తొలగించేలా ఆదేశించాలని, వాటిని ప్రచారంలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ తరఫున ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. అభ్యంతరకర లింక్ లను కోర్టుకు సమర్పించాలని పవన్ కల్యాణ్ న్యాయవాదిని ఆదేశించింది. ఇందుకోసం రెండు రోజులు గడువు ఇచ్చింది. పిటిషనర్ కు అభ్యంతరకరమైన లింక్ లను ఏడు రోజుల్లోగా తొలగించాలని సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.గతంలో ఈ అంశంపైనే పలువురు సినీ ప్రముఖులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, మోహన్ బాబు, మంచు విష్ణు, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, శిల్పాశెట్టి, కరణ్ జోహార్, అనిల్ కపూర్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తదితరులు ఉన్నారు.

# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ = అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నా రు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. %ూశ్రీంశీ =ఝుఎ% - కొడుకు కోసం కేకును తయారు చేసిన యంగ్ హీరో ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్క్రీన్ తప్ప ఆఫ్ ది స్క్రీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్క్రీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరం. తాజాగా బన్నీ పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఓ సినిమా ప్రమోషన్ లో పాల్గొనడంతో బన్నీ శారీరక కొలతల పరంగా చూస్తే ఇలా కనిపిస్తాడని అంచనా వేయొచ్చు. మునుపటి కంటే స్లిమ్ అయ్యాడు. గ్రే హెయిర్ స్టైల్ లో కనిపిస్తున్నాడు. నెక్ పై డిజైనర్ చైన్ లు ధరించాడు. ఇందు లో స్పష్టంగా అట్లీ డిజైన్ కనిపిస్తుంది. అట్లీ కూడా ఎంతో స్టైలిష్ గా ఉంటాడు. తెర వెనుక హీరో అయినా? స్టైలింగ్ లో అట్లీ ఎక్కడా తగ్గడు. వీలైనంత వరకూ మోడ్రన్ గా కనిపించడానికి ఆసక్తి చూపిస్తాడు. డిజైనర్ దుస్తులు...చైన్ల లు ధరిస్తుంటాడు. తాజాగా బన్నీ లుక్ చూస్తుంటే? అట్లీ టేస్ట్ స్పష్టంగా కనిపిస్తోంది అనొచ్చు.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.